కర్నూలు | నంద్యాల వార్త

26 డిసెంబరు, 2022 సోమవారం పేజీలు 4

జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదాం..

- గడివేములలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

గడివేముల, డిశంబర్25, ప్రభాతవార్త ; ప్రజా, రైతు, నిరుద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గడివేముల గ్రామంలో ఆదివారం నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షులు గౌరువెంకటరెడ్డి, టీడీపీ పాణ్యం ఇన్‌చార్జి గౌరుచరితారెడ్డి ఆదేశాల మేరకు గడివేముల మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. పేదలపై రాష్ట్ర ప్రభుత్వం అనేసరిస్తున్న విధి విధానాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రాభివృద్ధిని ప్రభుత్వం మరిచిందన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు. టీడీపీ హయాంలో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందిందని, టీడీపీ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, అవ్వరుశ్రీకాంత్,

ముస్లీం మైనార్టీ సభ్యులు గఫూర్, జమ్మిచెట్టు సంజీవరెడ్డి, దుబ్బా రమణరెడ్డి, ఖఖతా రామ్మోహన్‌రెడ్డి, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గంజాయి ధ్వంసం..

కర్నూలు క్రైమ్,డిసెంబర్,25,ప్రభాతవార్తః

ఆంధ్రప్రదేశ్ డిజిపి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పర్యవేక్షణలో ఆదివారం భారీగా గంజాయిని ధ్వంసం చేసి నిప్పు అంటించి తగలబెట్టారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ మాట్లాడతూ ఆదివారం జిల్లా వ్యాప్తంగా కర్నూలు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో 12 కేసులలోని 67 ముద్దాయిల నుండి స్వాధీనం చేసుకున్న 113కేజీల కేజి విలువ 3వేలు గంజాయిని కర్నూలు నగర సమీపంలోని దిన్నేదేవరపాడు దగ్గర ఉన్న జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో ధ్వంసం చేశామన్నారు.పెండింగ్ ఉన్నటువంటి ఈ ప్రాపర్టీ మొత్తాన్ని కోర్టు మెజిస్ట్రేట్ అనుమతితో ఎన డిపిపిఎస్ యాక్ట్ ప్రకారం ప్రోసిడింగ్స్ చేసి పంచనామా ప్రకారం గంజాయిని ధ్వంసం చేసి కాల్చి వేయడం జరిగిందన్నారు.దహనం చేసిన గంజాయి విలువ 3 లక్షల 39 వేల రూపాయలకు పైగా ఉంటుందన్నారు. జిల్లాలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక దృష్టి ఉంచామన్నారు.ఓ కమిటీని ఏర్పాటు చేసి ప్రత్యేక పోలీసు బృందాలతో స్లమ్ ఏరియాలతో పాటు కళాశాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసలు సిఐలు ప్రసాద్ జాన్సన్ తబ్రేజ్ శ్రీనివాసులు శివశంకర్ ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

సార్లు.. సమయానికి రారు..!

మాదే ఆఫీసు..మా ఇష్టం వచ్చిన సమయానికి మేము వెళ్తాం..మమ్మల్ని ఎవరేం చేయలేరు..అని ఉదయం ॥ అవుతున్నా ప్రభుత్వ కార్యాలయానికి ఉద్యోగులు రాని సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఏ పని జరగాలన్న మండల రెవిన్యూ కార్యాలయానికి ప్రజలు వెళ్తుంటారు. కానీ అందులో ఉన్న ఉద్యోగులు ॥ గంటలు అవుతున్న కార్యాలయానికి రాకపోవడంతో వచ్చిన ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. ॥ అవుతున్న ఖాళీ కుర్చీలు దర్శనం ఇవ్వడంతో ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సమయపాలనతో పాటు తమ విధులను సక్రమంగా నెరవేరుస్తారు..ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం సమయపాటన పాటించకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు అంటే అతిశయోక్తి లేదు. ప్రభుత్వ కార్యాలయమే కదా తమ ఇష్టం వచ్చిన సమయానికి రావచ్చన్న ధీమాతో ఉద్యోగులు ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా అధికారులు సమావేశాల్లో మండల స్థాయి అధికారులను హెచ్చరిస్తున్నా..ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో మాత్రం ఆ ఇద్దరు అధికారులు జిల్లా అధికారుల మాటలు భేఖాతర్ చేస్తూ..వేళా పాలా లేని విధులు నిర్వహిస్తున్నారని దరఖాస్తు దారులు ఆరోపిస్తున్నారు. దీంతో దరఖాస్తు దారులకు సేవలు త్వరితగతిన అందడం లేదని దరఖాస్తు దారులు వాపోతున్నారు. దీనికి అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం, సమన్వయ లోపం కారణమని తెలుస్తుంది. అయితే ఆ ఇద్దరి అధికారులను మందలించే వారు లేకపోవడంతో ఆ ఇద్దరు అధికారులు ఆడిందే ఆట..పాడిందే పాటగా తయారైయిందని దరఖాస్తు దారులు ఆరోపిస్తున్నారు.

ఎమ్మిగనూరు క్రైం ప్రభాతవార్తః

- రెవిన్యూ శాఖలో ఆ ఇద్దరు వచ్చిందే సమయం
- రీ సర్వేకే అంకితమైన అధికారి
- చుట్టపు చూపులా వచ్చి వెళ్లుతున్న విఆర్వో..
- ఆ ఇద్దరు అధికారుల కోసం ఆర్జిదారులు ఎదురు చూపులు
- విఆర్వో కుర్చీ ఎప్పుడు ఖాళే..?
- ఎప్పుడు వస్తారో..ఎప్పుడు వెళ్లుతారో..?
- జిల్లా అధికారులు ఆ ఇద్దరిపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

4లో

లోక రక్షకుడు అరుదెంచిన వేళ..!

- ఆధ్యాత్మిక పరిమళం..క్రీస్తు జననం..మానవాళికి వరం..
- భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ ప్రత్యేక వేడుకలు...

కోసిగి, డిసెంబరు 25, ప్రభాతవార్త : ప్రపంచానికి శాంతి సందేశం అందించేందుకు నింగితార బాలయేసుగా నేలకు అరుదెంచిన వేళ.. ప్రపంచమంతా సంబరాల్లో మునిగిపోయింది..ఆదివారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా అంతటా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది..మారుమూల గ్రామాలు మొదలుకొని పట్టణాలు, కర్నూలు నగరంలోనూ ప్రార్థన మందిరాలన్నీ క్రీస్తు నామ ప్రార్థనలతో మార్మోగాయి..విశ్వశాంతి కోసం సిలువ మోసి రక్తార్పణ చేసిన లోక రక్షకుడిని కీర్తిస్తూ భక్తి గీతాలాపనలతో చర్చిలన్నీ పులకించాయి.. మనుషుల మధ్య ద్వేష భావాలను తుడిచేసి శాంతి, ప్రేమ, సహనంతో మెలగాలని చెప్పిన కరుణామయుని స్మరణలో క్రైస్తవులు తరించారు.. క్రీస్తు పుట్టుకను వివరించే ఘట్టాలను ప్రదర్శిస్తూ పలుచోట్ల ఏర్పాటు చేసిన సెట్టింగ్‌లు పలువురిని ఆకట్టుకున్నాయి..చిన్నారులు బాలయేసు జన్మ వృత్తాంతాన్ని, యేసు మహిమలను ప్రదర్శించారు..క్రీస్తు విశ్వాసులు క్రిస్మస్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు..లోకరక్షకుడు జనించిన వేళను పురస్కరించుకుని చర్చిల్లో ఉదయం నుండే ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ప్రపంచ మానవాళిని రక్షించేందుకే దేవుడు తన ప్రియ పుత్రుడైన యేసుక్రీస్తును ఈ లోకానికి పంపాడని, క్రీస్తు జననం మానవాళికి వరం అని పలువురు బిషప్‌లు, పాస్టర్‌లు ప్రసంగించారు..సంవత్సర కాలం నుంచి ఎదురు చూసిన శుభతరుణం వచ్చిందని, క్రీస్తును హృదయంలో నింపుకునే అపూర్వ అవకాశం ఈ పండుగ ద్వారా లభిస్తోందని వివరించారు..మన సంతోషాన్ని ఇరుగు పొరుగులతో పంచుకున్నప్పుడే నిజమైన హ్యాపీ క్రీస్మస్ అని అభివర్ణించారు..హృదయశుద్ధి గల వారినే ప్రభువు ప్రేమిస్తాడని, ప్రభువు వాక్కు శక్తివంతమైనదని, మనల్ని సన్మార్గంలో నడిపించగలదని ప్రసంగించారు..అనంతరం ఒకరి నొకరు ఆలిఇగనం చేసుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు..

మధుర గాయకుడు ఘంటసాల.. దైవాంశ సంభూతుడు

- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్,యువనేత టీజీ భరత్

కర్నూలు బ్యూరో,డిసెంబరు 25,ప్రభాతవార్త : మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర రావు దైవాంశ సంభూతుడని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. నగరంలోని సునాయన ఆడిటోరియంలో ఘంటసాల గాన కళాసమితి ఆధ్వర్యంలో ఘంటసాల శత జయంతి సందర్భంగా శతాబ్ది గాయకుడికి స్వరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్,కర్నూలు అసెంబ్లీ టిడిపి పార్టీ ఇంచార్జ్ టీజీ భరత్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి,ప్రముఖ వైద్యులు డాక్టర్ డబ్లూ య సీతారాం,డాక్టర్ శంకర్ శర్మ,డాక్టర్ చంద్రశేఖర్,కెవి సుబ్బారెడ్డి, చంద్ర´శేఖర్ కల్కురా,కార్యక్రమ నిర్వాహకులు వాసుదేవ మూర్తి, జగన్నాధ గుప్తా, నరసింహా రెడ్డి, ఎలమర్తి రమణయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు భౌతికంగా మన మద్య లేకపోయినా ఆయన పాడిన పాటల రూపంలో మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. ఘంటసాల శత జయంతి సందర్భంగా ఘంటసాల గాన కళాసమితి ఆధ్వర్యంలో శతాబ్ది గాయకుడికి స్వరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన పాటలను పాడటం అభినందనీయమన్నారు. ఘంటసాలకు గొంతు సమస్య వచ్చినప్పటికీ కష్టపడి పాటలు పాడి పాటల పట్ల ఆయన కున్న అభిమానాన్ని తెలియజేశారని చెప్పారు. ఘంటసాల పాడిన పాటలను పాడటం ద్వారా ఈ తరం గాయకులు ఆయన గాన మాధుర్యాన్ని గుర్తుచేయడం అభినందనీయ మని చెప్పారు. కర్నూలు జిల్లా కళలకు నిలయమని కళాకారులను ఆదరిస్తారని చెప్పారు.అనంతరం కర్నూలు అసెంబ్లీ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ టీజీ భరత్ మాట్లాడుతూ సంగీతం అనేది దేవుడిచ్చిన వరమని అది అందరికి సాధ్యం కాదని చెప్పారు. ఘంటసాల గాన మాధుర్యాన్ని ఎంత చెప్పినా తక్కువే అవుతుందని ఆయన వివరించారు. ఘంటసాల గానం చేసిన పాటలను వింటే మనసు హాయిగా ఉంటుందన్నారు. పాటలు వినడం ద్వారా కొన్ని రకాల వ్యాధులు నయం అవుతు న్నాయని వైద్యులు చెబుతున్న విషయాన్ని గుర్తు చేశారు. మనిషి ఒత్తిళ్లలో ఉన్నప్పుడు పాటలు వినడం ద్వారా దాని నుంచి బయటపడవచ్చని వివరించారు. ఈ తరం గాయకులు ఘంటసాలను ఆదర్శంగా తీసుకుని ఉత్తమ గాయకులుగా ఎదగాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్,యువ పారిశ్రామికవేత్త టీజీ భరత్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారిని ఘంటసాల గాన కళాసమితి తరుపున ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రముఖ గాయకులచే ఏర్పాటు చేసిన ఘంటసాల సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది.

రాష్ట్ర అప్పుల పై బహిరంగ చర్చకు ఆర్థికశాఖ మంత్రి బుగ్గన సిద్ధమా

- ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

బేతంచెర్ల, డిసెంబర్25, ప్రభాతవార్త: రాష్ట్రంలో రోజుకోక నిబంధన పెడుతూ అప్పుల పై అరగంటకో అబద్ధం,గంటకో అప్పు చేస్తూ పాలన చేస్తున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రాష్ట్ర అప్పుల పై బహిరంగ చర్చకు సిద్ధమా అని డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి సవాల్ విసిరారు.ఆదివారం బేతంచెర్ల పట్టణంలోని 18వ వార్డులో స్థానిక నాయకులు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో మండల కన్వీనర్ యల్ల నాగయ్య,పట్టణ కార్యదర్శి షేక్షావలి చౌదరి,బీసీసెల్ పట్టణ అధ్యక్షులు లోకేష్ గౌడ్,సలహాదారు తిరుమలేష్ చౌదరిలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కొనసాగిస్తున్నా ప్రజా వ్యతిరేక పాలన గురించి వివరించారు. అనంతరం ధర్మారం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అప్పుల పై అరగంటకో అబద్ధం చెబుతూ రోజుకో నిబంధన తెస్తూ పాలన కొనసాగిస్తున్నారన్నారు.కాగ్ అధికారుల సమక్షంలో రాష్ట్రానికి తెచ్చిన అప్పుల పై బహిరంగ చర్చకు తాను సిద్ధమని అందుకు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సిద్ధంగా ఉంటే తేదిని నిర్ణయించాలని ఆయన సవాల్ విసిరారు.రాజ్యాంగ బద్ధ సంస్థలైన కాగ్ వంటి సంస్థలకు కూడా వాస్తవాలు ఇవ్వకుండా అప్పుల విషయాన్ని దాచి పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఆయనతోపాటు నియోజకవర్గ సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, సమన్వ య కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్,పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్, బుగ్గానిపల్లె రమేష్,డోన్ నియోజకవర్గ వాణి జ్య విభాగ ఉపాధ్యక్షులు జవాజీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్రనాయక్, టీడీపీ సీనియర్ నేతలు మేకల నాగరాజు, మాజీ ఎంపిటిసి జాకీరుల్లాబేగ్, ఐటీడీపీ అరుణ్ కుమార్,కౌన్సిలర్లు అంజి, రామ గోపాల్, ఫయాజ్,అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

తారురోడ్లు వేశారు కానీ.. సైడ్ వాల్, మొక్కలు నాటడం మరిచారు..!

- రోడ్డుకు ఇరువైపులా గుంతలు
- రోడ్డు పక్కన వేయాల్సిన గ్రావెల్ ఎక్కడ
- కమీషన్ మత్తులో అధికారులు

పత్తికొండ,డిసెంబరు 25,ప్రభాతవార్త : అశోకుడు రహదారులకు ఇరువైపులా చెట్లు నాటించెను అని పాఠాలలో మనం నేర్చుకున్నాం. కానీ ఇందుకు విరుద్ధంగా మండల పరిధిలోని కోతిరాళ్ల గ్రామానికి వేసిన తారు రోడ్డు వేషయంలో జరుగుతుంది. కర్నూలు ప్రధాన రోడ్డు నుండి సుమారు 2కి.మీల మేర తారు రోడ్డు వేశారు. అయితే రోడ్డుకు ఇరువైపులా సైడ్‌వాల్ కట్టి చెట్లు నాటమంటే రోడ్డు కాంట్రాక్టర్ రోడ్డుపక్కన గుంతలు గుంతలు పెట్టారు. రోడ్డు పగలకుండ రోడ్డుకు ఇరువైపులా ఎర్రటి గ్రావెల్ తోలి రొలార్తో తొక్కించి రోడ్డు పక్కన బాటసారులు నడిచే విధంగా గ్రావెల్ వేయాలి. కానీ రోడ్డు వేసి రెండు వారాలు గడుస్తున్నా ఇక్కడికి సంబంధిత అధికారులు ఎవ్వరూ రాలేదు. ఈ రోడ్డు పక్కన ఉన్న గుంతల వలన రోడ్డులో ఎదురుగా వచ్చే వాహనాలను క్రాస్ అయ్యేటప్పుడు ఈ గుంతల్లో పడి అనేక ప్రమాదాలకు దారి తీస్తుందని ప్రయాణికులు,వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గుంతల్లో పడి జరగరాని సంఘటనలు జరిగితే అందుకు భాధ్యత ఎవరు వహిస్తారు.. పంచాయతీ రాజ్ శాఖ..లేక రోడ్డు రవాణా శాఖ..అని గ్రామప్రజలు చర్చించుకుంటున్నారు. రోడ్డుకు సంబంధించిన పంచాయతీ రాజ్ అధికారులను, రోడ్డు రవాణా శాఖ అధికారులను అడిగితే అది మా పరిధిలోకి రాదు..మా పరిధిలోకి రాదు అంటున్నారు. ఈ రోడ్డు ఏ అధికారుల పరిధిలోకి వస్తుందో అనేది తెలియాల్సి ఉంది. రోడ్డు సంబంధిత అధికారులు రోడ్డును పరిశీలించి రోడ్డు పక్కన ఉన్న గుంతలను పూడ్చి మొక్కలు నాటాలని కోతిరాళ్ల గ్రామప్రజలు అధికారులను కోరుకుంటున్నారు.

ప్రకాశం జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలో దారిదోపిడీ

నంద్యాల క్రైం,డిసెంబరు 25,ప్రభాతవార్త

ప్రకాశం జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలో దారి దోపిడీ జరిగింది. గిద్దలూరు మండలం దిగువమెట్ట చెక్‌పోస్టు సమీపంలో శనివారం అర్ధరాత్రి బంగారం,నగదుతో కారులో వెళ్తున్న వ్యాపారులను గుర్తు తెలియని దుండగులు అడ్డగించారు. ఒక ప్లాన్ ప్రకారం ముందు నుంచే వ్యాపారుల కారును దుండగులు మరో కారులో అనుసరించారు. వెంబడించిన వారిలో ఆరుగురు దుండగులు ఉన్నట్లు తెలుస్తుంది. వ్యాపారుల వాహనానికి అడ్డంగా ఆపేసి తర్వాత అద్దాలు ధ్వంసం చేసి డ్రైవర్ సహా ఐదుగురిపై కర్రలు,రాళ్లతో దాడి చేశారు. ఆపై నగదు, బంగారంతో సహా కారును అపహరించారు. నంద్యాల నుంచి నరసరావు పేటకు వెళ్తుండగా ఘటన జరిగిందని భాదితులు నంద్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారిచ్చిన సమాచారంతో గిద్దలూరు పోలీసులు ఘటన స్థలికి వెళ్లి పరిశీలించారు. అయితే గిద్దలూరు మండలం కెఎస్ పల్లె రైల్వే వంతెన వద్ద కారును దుండగులు వదిలి వెళ్లారు. కారులో ప్రయాణించిన వ్యక్తుల నుంచి డబ్బు,బంగారాన్ని అపహరించుకుపోయారు. కానీ లాకర్‌లో దాచిన నగదును విడిచివెళ్లారు. లాకర్‌లో ఉన్న రూ.14లక్షలు,950గ్రాముల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని నిందితుల కోసం గాలిస్తున్నారు.

తెలుగుదేశం ఆదరణ చూసి బెంబేలెత్తుతున్న వైసిపి

ఆదోని,డిసెంబరు 25,ప్రభాతవార్త
రాష్ట్రం,ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి వైసిపి బెంబేలెత్తుతుందని సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రోజురోజుకు టిడిపి పార్టీలో ప్రజల్లో ఆదరణ లభిస్తుందననా ్నరు. మంత్రి జయరాం ముఖ్య అనుచరుడు చిప్పగిరి జడ్పిటిసి పదవికి రాజీనామా చేయడం మరో నాటకమన్నారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని నాటకాలాడినా 2024ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ వాల్మీకులకు ఎమ్మెల్యే సీటు ఇస్తుందనే భయంతోనే వాల్మీకులలో విభేదాలు సృష్టించి చిప్పగిరి జడ్పిటిసి రాజీనామాకు తెరలేపడం జరిగిందన్నారు. ప్రధానంగా కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టికెట్‌ను తనకు కేటాయిస్తే పాలక పార్టీలు ఎన్ని వర్గాలు అడ్డుపడినా గెలిచి వాల్మీకుల సత్తా ఏమిటో చూపుతామన్నారు. ఆలూరు నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల నుండి ప్రాజెక్టులు,రోడ్లు,తాగునీరు,పరిశ్రమలు తదితర సమస్యలు నెలకొన్నాయని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వాటి సాధనకు కృషి చేస్తానని తెలిపారు. తెదేపా అధిష్టానం వాల్మీకులకు అవకాశం కల్పించి తనకు ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే ఆలూరు నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుంటానని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని లేకపోతే ఆలూరు, ఆదోని, మంత్రాలయం, పత్తికొండ నియోజకవర్గాలను కర్ణాటకలో చేర్చాలని కర్ణాటక అసెంబ్లీలో శిరుగుప్ప ఎమ్మెల్యే సోమలింగప్ప ప్రస్తావించడం జరిగిందని ఇందుకు తాను సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానన్నారు. వాల్మీకుల కోసం ఎంతదూరమైన పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

వెల్దుర్తిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- ఏసుక్రీస్తు జననం మానవాళికి శుభోదయం

వెల్దుర్తి,డిసెంబర్25,ప్రభాతవార్త :
వెలు ్దర్తి మండలంలో ఏసుక్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకొని క్రిస్మస్ పండుగను ఆదివారం నాడు క్రైస్తవసోదరులు ఘనంగా జరుపుకున్నారు. వెల్దుర్తి పట్టణంలోని ఎస్సీకాలనీ ఎబిఎం చర్చిలో ,వీరన్నగట్టు ప్రాంతంలో,విద్యానగర్, రైల్వేకాలనీ, ఐజినగర్,ప్రభుత్వవైద్యశాల సమీపంలో ఉన్న చర్చిలలో మతగురువులు (ఫాస్టర్‌లు) ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా చర్చిలను విద్యుత్‌దీపాలతో రంగు రంగులతో అలంకరించారు. క్రైస్తవసోదరులు శాంటాక్లాజ్ బొమ్మలు ఉంచి క్రిస్మస్ చెట్లను పెట్టి రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు.బైబిల్ పఠనం చేసిన అనంతరం గురువులు మాట్లాడుతూ మానవునిపట్ల దేవుని ప్రేమకు ప్రతిరూపం యేసు అన్నారు.యేసు లోకరక్షకుడన్నారు.ఆయన పుట్టిన దినాన్ని క్రైస్తవసోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఏసుక్రీస్తు జననం మానవాళికి శుభోదయం అన్నారు.అనంతరం చర్చిలలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు.నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు.ఇబ్బందుల్లో ఉన్న సాటివారికి సహాయం చేయాలని భక్తులకు వారు ఉపదేశించారు.ఫాస్టర్లు క్రిస్మస్ పండుగ,క్రీస్తుపుట్టుక గురించి వివరించారు.ఈ కార క్రమంలో సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా బొమ్మిరెడ్డిపల్లి,అల్లుగుండు,రామళ్లకోట,కలుగోట్ల,సహదేపల్లి,రత్నాపల్లి,ఎస్.బోయినపల్లి,నర్సాపురం తదితర గ్రామాల్లోని చర్చిల యందు క్రైస్తవసోదరులు కుటుంబసమేతంగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నేడు ఉద్యోగ,ఉపాధ్యాయుల అపరిష్కృత డిమాండ్ల కొరకు ధర్నా

- ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి

బనగానపల్లెరూరల్,డిసెంబర్25, ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కమిటీ పిలుపు మేరకు ఉద్యోగ,ఉపాధ్యాయుల అపరిష్కృత డిమాండ్ల సాధన కొరకు నేడు(సోమవారం) అన్ని జిల్లా కలెక్టరేట్ల కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లాలోని ఉద్యోగ,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బి.మాధవస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పురోగతి లేనందున ఈ నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు.పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,సీపీఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయుల సీపీఎస్ అమౌంట్‌ను ఎన్ఎస్‌డీలో జమ చేయాలని,మెడికల్ బిల్లు బకాయిలను విడుదల చేయాలని,జనవరి 2022 నుండి రావాల్సిన రెండు విడతల డీఏలన విడుదల

చేయాలని,సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని,పీఎఫ్,ఏపీజీఎల్ఐ బకాయిలను విడుదల చేయాలని,117,128,84జీవోలను వెంటనే రద్దు చేయాలని,ఉపాధ్యాయుల బదిలీల్లో అసంబద్ధమైనవి తొలగించాలని,సంపాదిత సెలవుల్లో బకాయిలను విడుదల చేయాలని,పండిట్,పీఈటీ సమస్యలను తొలగించాలని,ఇతర డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ చేపట్టే ధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్క ఉద్యోగ,ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

బనగానపల్లె,డిసెంబర్25,ప్రభాతవార్త:
బనగానపల్లె పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 98వ జయంతి వేడుకలను ఆదివారం పార్టీ మండల శాఖ అధ్యక్షులు శరత్‌చంద్ర కుమార్,ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు శివకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శరత్‌చంద్ర కుమార్,శివకృష్ణ యాదవ్‌లు మాట్లాడుతూ దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయంటే దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి తీసుకున్న నిర్ణయాల వల్లనే సాధ్యమవుతున్నాయని తెలిపారు. నిజాయితీ, నిబద్ధత,నిస్వార్థపాలన,సుపరిపాలన అందించిన మహానీయుడిగా కొనియాడారు. అటువంటి గొప్ప వ్యక్తి మార్గదర్శకంలో ప్రయాణించడం చాలా సంతోషదాయక మన్నారు.నేటి యువత, మేధావులు, ప్రతిఒక్కరు దివంగత ప్రధాని వాజ్‌పేయి ఆశయాలను కొనసాగించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల బీజేపీ అధ్యక్షులు వేణుయాదవ్,బీజేపీ జిల్లా కార్యదర్శి యాదగిరి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతరామయ్య,జిల్లా ఉపాధ్యక్షులు శివరామిరెడ్డి,ఓబీసీ మండలశాఖ అధ్యక్షులు మల్లికార్జున,మండల శాఖ ఉపాధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మానవాళికి.. క్రీస్తు జననం ఓ వరం

- రెవరెండ్ ఫాదర్ కోల విజయరాజు
ఆదోనిలీగల్, డిశంబర్25, ప్రభాతవార్త ; ప్రపంచ మానవాళికి క్రీస్తు జననం ఓ వరమని ఆదోని మండిగిరి కతోలిక చర్చి విచారణగురువు డీన్ రెవరెండ్ ఫాదర్ కోల విజయరాజు అన్నారు. ఆదివారం క్రీస్తు జయంతి సందర్భంగా క్రిస్మస్‌వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లడుతూ క్రీస్తు పుట్టుక అతిసాధారణమని చెప్పారు. ఈ ప్రపంచ మానవాళిని ఒక్కమాటలో సృష్టించిన సర్వశక్తివంతుడు క్రీస్తు అని చెప్పారు. దేవాదిదేవుడు ఆజ్ఞానుసారమే క్రీస్తు పుట్టుక జరిగిందన్నారు. ప్రపంచ మానవాళికి క్రీస్తు జయంతి ఓ అద్భుతమైన పండగ అన్నారు. క్రిస్మస్ కేకును కట్ చేసి ప్రజలందరికీ పంపిణీ చేశారు. అనంతరం బాణసంచాలతో అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, యువతీ, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

సీపీఐ కార్యకర్త మృతికి సంతాపం తెలిపిన మండల కార్యదర్శి సుబ్బారెడ్డి

బనగానపల్లెరూరల్,డిసెంబర్25,ప్రభాతవార్త:
బనగానపల్లె మండలంలోని సీపీఐ కార్యకర్త కొత్తూరు(65) మృతికి ఆదివారం బనగానపల్లె మండల సీపీఐ కార్యదర్శి సుబ్బారెడ్డి సంతాపం తెలిపి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ కొత్తూరు మృతి సీపీఐ పార్టీకి తీరనిలోటన్నారు.పార్టీ చేసే కార్యక్రమాలలో కొత్తూరు చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని సుబ్బారెడ్డి కొనియాడారు.మృతుడి కుటుంబానికి సీపీఐ పార్టీ తరుపున అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కమిటీ సభ్యుడు పెద్దన్న,పట్టణ కార్యదర్శి ఎరుకలి శివ,మండల రైతు సంఘం నాయకులు ఇమామ్‌లు పాల్గొన్నారు.

వైఎస్ విజయమ్మను కలిసిన పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి

పత్తికొండ,డిసెంబరు 25,ప్రభాతవార్త :
పోచిమిరెడ్డి సేవాదళ్ సంస్థ వ్యవస్థాపకులు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి ఆదివారం కర్నూలు ఏపిఎస్‌పి పోలీస్ గెస్ట్‌హౌస్ నందు వైఎస్ విజయమ్మను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి వైఎస్ విజయమ్మకు పుష్పగుచ్చం అందించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు

ఆదోనిటౌన్, డిశంబర్25, ప్రభాతవార్త ; బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని మాజీ ప్రధాన మంత్రి అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి, సుపరిపాలన దినోత్సవం సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మహాదేవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పోలంకి రామస్వామి, బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్‌లు ముస్లీం మతపెద్ద కతీసాబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాజ్‌పేయి దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ వైద్యశిబిరంలో వైద్యులు కామవరం నరేష్, మయూరుజిందే, భారతి, అవినాష్ పాల్గొని 600 మందికి వైద్యసేవలను అందించారు. ముందుగా అటల్‌బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి, జిల్లా కారయదర్శి నాగరాజుగౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీనివాసులు, కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునిస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉరుకుందుగౌడ్, ఉపాధ్యక్షులు దేవేంద్ర, విజయ , దీపక్‌రాథోడ్, సంజయ్‌పాండే, రామచంద్ర, ఆంజనేయులు, బాలాజీ, ముఖేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

బేతంచెర్ల,డిసెంబర్25,ప్రభాతవార్త: బేతంచెర్ల మండలంలోని క్రిస్టియన్ సోదరులు క్రిస్మస్ వేడుకలను శనివారం అర్ధరాత్రి నుండి ఘనంగా నిర్వహించుకున్నారు.మండలంలోని సీఎస్ఐ,ఆర్‌సీఎం, బేత్లహం,హోసన్నా తదితర చర్చిలలో ఆయా ఫాస్టర్ల ఆధ్వర్యంలో క్రిస్టియన్ సోదరులు ఏసుక్రీస్తు రాకకోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అనంతరం సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల గుండా,బుగ్గానిపల్లె గ్రామంలో శిలువను ఊరేగించారు.ఆయా కార్యక్రమాలలో ఫాస్టర్లు ప్రసాద్,దాసన్న,సామేల్,రంజిత్‌కుమార్ పలువురు ఫాస్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఆలూరు,డిసెంబరు 25,ప్రభాతవార్త :

క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆలూరు మండలంలోని అన్ని చర్చిలలో శనివారం రాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఆదివారం ఆలూరు సిఎస్ఐ,ఆర్‌సిఎం, హోసన్న, హోరెబు, చర్చిలతో పాటు మొలగవల్లి కొట్టాల,ముద్దనగేరి, మణేకుర్తి, హులేబీడు, రామదుర్గం, హత్తిబెళగల్ గ్రామాల్లో కూడా క్రిస్మస్ సందర్భంగా ఆయా చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు మానవరూపంలో జన్మించి సర్వలోకానికి రక్షకుడిగా మారి మనుషులు చేసిన పాపాలను కడిగేందుకు సిలువలో రక్తాన్ని చిందించారని ఆలూరు సిఎస్ఐ చర్చి పాస్టర్ దేవదానం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి దేవదానం,సంఘ సభ్యులు రాజన్న,జాన్,విజయ్, రాజశేకర్,బాబు పాల్గొన్నారు.

ఆమోస్‌ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

-ఏపి ఎమ్మార్పీఎస్

వెల్దుర్తి,డిసెంబర్25,ప్రభాతవార్త : ఆమోస్‌ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక వెల్దుర్తి పట్టణంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు.కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాడని దళితుడైన ఆమోస్‌ను కిరాయి రౌడీలతో కర్నూలు నడిబొడ్డున కొట్టి చంపి పెట్రోల్ పోసి అంటించి హత్య చేయడం చాలా దారుణమని దాదిపోగు నవీన్ పేర్కొన్నారు.నందవరం మండలంలో ఆడంస్మిత్ హత్య మరువక ముందే గొనెగండ్ల మండలం అల్వాల గ్రామానికి చెందిన ఆమోస్ అదే గ్రామానికి చెందిన అరుణను ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడన్నారు.వీరికి ఒక కుమారుడు సైతం జన్మించాడన్నారు.జీర్ణించుకోలేని అమ్మాయి కుటుంబీకులు ఇలా హత్య చేయించడం చూస్తుంటే దళితులపై మారణకాండ కొనసాగుతున్నట్లే అని ఆరోపించారు.జిల్లా ఎస్పీ ఈ హత్యకేసు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వార ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు టైలర్‌రాముడు,రాజేష్,అయ్యన్న,పెద్దరంగడు,చిన్నకిష్టన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మన్ వేడుకలు

క్రిష్ణగిరి,డిసెంబర్25,ప్రభాతవార్త :
మండలంలోని అన్ని గ్రామాల్లో క్రిస్మన్ పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిష్టియన్ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో చ ర్చిలలో ప్రార్థనలు జరిపారు.మనమందరం ఆయన చూపిన బాటలో సత్యమార్గంలో నడిచి మానవళికి తమ వంతు సహాయ సహకారాలను అందించాలన్నారు.జీవుల యెడ దయ కలిగి ఉండాలన్నారు.బైబిల్ చెప్పిన సూక్తులను మనం నిత్య జీవితంలో ఆచరించాలన్నారు.చర్చి లను రంగు రంగుల కాగితాలతో అలంకరించారు.ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకున్నారు.

జనవరి 5 నుండి నంద్యాలలో నాటక,సాహితీ ఉత్సవాలు

నంద్యాల,డిసెంబర్ 25,ప్రభాతవార్త: అజో విభో కందాళం ఫౌండేషన్ మరియు నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ సంయుక్త నిర్వహణలో 30వ వార్షిక తెలుగు రాష్ట్రాల నాటక, సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు జనవరి 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో నిర్వహిస్తున్నట్లుగా గౌరవ చైర్మన్ కళారాధన అధ్యక్షులు డాక్టర్.మధుసూదనరావు తెలిపారు. ఆదివారం కళారాదన ప్రధాన కార్యదర్శి ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.రవికృష్ణ,నాటక విభాగ కార్యదర్శి సిసి,టీవి, ఎస్.ఆర్.ఎస్.ప్రసాద్ ఏర్పాట్లను పరిశీలించి కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. అనంతరం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతు 5,6,7, తేదీలలో సాయంత్రం 6గంటల నుండి రెండు తెలుగు రాష్ట్రాల నుండి

ప్రత్యేక పరిశీలనలో ఎంపిక చేసిన అత్యంత ఆసక్తికరమైన ఏడు సాంఘీక నాటికల ప్రధర్శనలు ఉంటాయని వారు తెలిపారు. 5న మినిస్టరోత్తండు, తెల్ల కలువ నల్ల కోయిల, స్వర్ణ కమలాలు, 6న కొత్తపరిమళం, అగ్ని సంస్కారం, 7న థ్యాంక్స్ ఫర ద సి.యం. ప్రేమతో నాన్న నాటికల్ని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ రంగస్థల సంస్థలు ప్రదర్శిస్తాయన్నారు. పురస్కారాల ప్రధానం: 6వ తేదీన సరిలేరు నీకెవ్వరు విశిష్ట బాలసాహిత్య రచనా పురస్కారం కర్నూలుకు చెందిన డాక్టర్.హారికిషన్‌కు రూ.25 వేలు నగదు బహుమతి, ఏడవ తేదీ,విశిష్ట సాహితీ మూర్తి జీవితకా సాధన పురస్కారం డాక్టర్.పల్లెటి లక్ష్మీకులశేకర్‌కు రూ.50 వేలు నగదు బహుమతి, 8న ప్రతిష్టాత్మక ప్రతిభామూర్తి జీవితకాల సాధన పురస్కారం రూ.1,లక్ష నగదు బహుమతి, ప్రొద్దుటూరుకు చెందిన సాహితీవేత్త డాక్టర్.కోడూరు ప్రభాకరరెడ్డికి అందజేసి ఘనంగా సత్కారం ఉంటుందన్నారు. 7,8, తేదీలలో టౌన్ హాలులో ఉదయం 10 గంటలకు సాహితీ సమాలోచన సదస్సులు జరుగుతాయన్నారు. 8వ తేదీ సాయంత్రం జరిగే బహుమతి ప్రధానోత్సవంలో నాటక పోటీల విజేతలకు నగదు బహుమతులు, జ్ఞాపికలు, ప్రదర్శించిన ప్రతి నాటకానికి రూ.25 వేలు నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో నిర్వాహక కమిటీ సభ్యులు రవిప్రకాష్, శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, పసుపులేటి జనార్దన్, యం.పి.వి. రమణయ్య, అన్నెం శ్రీనువాసరెడ్డి, శేషపణి, శివరామిరెడ్డి, కొప్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు..'

కొలిమిగుండ్ల, డిసెంబరు 25, ప్రభాతవార్త : మండలంలోని వివిధగ్రామాలలో ప్రభువైన ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను ఆదివారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శనివారం అర్ధరాత్రి నుండే ప్రార్థనామందిరాలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఏసు ప్రభువు జన్మదినాన్ని తెలియజేసే పశువుల పాకశాలను ఏర్పాటుచేసి క్రిస్మస్ సంబరాలను జరుపుకున్నారు. మండలంలోని కల్వటాల, బెలుం, కొలిమిగుండ్ల, ఇటిక్యాల, నందిపాడు, అబ్దులాపురం, చింతలాయపల్లె, తదితర గ్రామాల్లో అర్ధరాత్రి దాటగానే భారీ కేకు కటచేసి సంబరాలు జరుపుకున్నారు. అదే విధంగా కొలిమిగుండ్ల, బెలుం, నందిపాడు, తిమ్మనాయినిపేట, కనకాద్రిపల్లె, అంకిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లోని సిఎస్ఐ, అర్‌సిఎం హోసన్నా, బేతనియ తదితర చర్చిల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అద్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చర్చిల వద్ద భక్తులను అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రపంచ తెలుగు మహా సభలో గుంపుల వాని

కోవెలకుంట్ల,డిశంబరు 25,ప్రభాతవార్త : రాష్ట్రంలో విజయవాడలో జరిగిన ప్రపంచ తెలుగు మహా సభలో దళిత కవి గుంపుల తనవానిని వినిపించి దళితులు ఖ్యాతిని నలుమూలల వాపింప చేశారు.కర్నూలు జిల్లా నందికోట్కూరుకు చెందిని దళిత రత్న రచయిత సీనియర్ జర్నలిస్టు యస్ఆర్‌బిసిలో సీనియర్ అసిస్టెంటు అయిన గుంపుత వెంకటేశ్వర్లుఈ ప్రపంచ మహాసభలకు హాజరు అయ్యారు. ఈనెల 23,24 తేదిలోవిజయవాడలో శ్రీ పివినరసింహారావువేదికలో జరిగిన తెలుగు మమాసభలో గుంపుల పాల్గొని తన వానిని వినిపించారు.ఈమహాసభలో ప్రత్యేక కవి సమ్మెళనలో పాల్గొని గుంపుల వెంకటేశ్వర్లుసమాజమంలో తరతరాలుగా కొనసాగుతున్న కుల అసమానతలపై హెచ్చరిక అనే కవితని చదివిప్రశంశాలు అందుకున్నారు. తెలుగు వమాసభలకు మాజరైన ఎంతో మందికవులు రచయితలు గుంపులవెంకటేవ్వర్లును అభినందించారు.దేశానికి స్వాతంత్రము వచ్చి 7దశాబ్దాలు అవుతున్న దళితులు అంటరానితనానికి వివక్షకు గురిఅవతున్నారని గుంపుల అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రెండుఎ గ్లాసుల విదానము ఏర్పాటు చేయడము వల్ల దళితులు అవమానాలకు గురి అవుతున్నారని గుంపుల అన్నారు.

మాజీ సర్పంచ్ మృతదేహానికి ప్రదీప్‌రెడ్డి నివాళి

రచ్చుమర్రి(మంత్రాలయం),డిసెంబర్ 25,ప్రభాతవార్త: మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బంగారప్ప అనారోగ్యంతో మృతిచెందాడు.నమాచారం తెలుసుకున్న వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి బంగారప్ప మృతదేహానికి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు.పార్టీకి వారు చేసిన సేవలను కొనియాడారు.వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని వేడుకున్నారు.వీరివెంట వైసిపి మండల ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి నాయకులు లక్ష్మయ్య,నారాయణ,మజ్జిగ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

క్రీస్తు జననం ప్రపంచమానవాళికి ఓ వరం

– మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గడివేముల, డిశంబర్25, ప్రభాతవార్త ; కరుణామయుడు, శాంతిదూత యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే స్నామాచరించిన క్రైస్తవులు కొత్త దుస్తులు ధరించి చర్చిలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దేవుని స్తుతించి ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గడివేములలోని స్థానిక సీఎస్ఐ చర్చిలో ఫాస్టర్ ప్రభు, ఏబీఎం చర్చిలో ఫాస్టర్ పల్లె ప్రసంగి బైబిల్‌లోని పలు అంశాలను ఉపన్యాసం చేశారు. క్రీస్తు జననం ప్రపంచమానవాళికి ఓ వరమని చెప్పారు. సేవామార్గంలో ముందుండాలని పిలుపునిచ్చారు. భక్తుల యేసు ప్రభువు గీతాలాపనలతో చర్చిలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు, సంఘస్థులు పాల్గొన్నారు.

ఘనంగా అటల్‌బీహార్‌వాజుపెయ్ జయంతి వేడుకలు

కోవెలకుంట్ల,డిశంబరు 25,ప్రభాతవార్త : మాజీ ప్రదాని అటల్‌బీహార్‌వాజుపాయ్ జయంతి వేడుకలు కోవెలకుంట్లలో ఘనంగా నిర్వహించారు ఈసందర్భముగా బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జిగాళ్ల లింగన్న బిజేపి కార్యకర్తలు కలిసి వాజుపాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాల్లు అర్పించారు. ఈ సందర్భముగా లింగన్న మాట్లాడుతూ వాజుపాయ్ బారత దేశాబివృద్ధికిదిశ నిర్దేశించిన తాత్వికుల అయన హాయాంలో అంత్యోదయ పథకాలు గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు మోబైల్ పోన్లు అందుబాటులోకి వితంతువులకు పించనులు వృద్దులకు ప్రొక్రన్‌అనుపరీక్షలు జరిపి బారత్ శక్తిని నిరూపించారు.ఈకార్యక్రమంలో బిజేపి సీనియర్ నాయకులు లాయరు కుళాయి యంవిసుబ్బయ్య,రాముడు, జహంగీర్‌భాష, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

– ఇంటింటికీ శుభాకాంక్షలు తెలిపిన పాస్టర్లు

మంత్రాలయం,డిసెంబర్ 25,ప్రభాతవార్త : ప్రపంచ మానవాళి పాప పరిహారం నిమిత్తం ఈ లోకంలో మానవునిగా జన్మించిన యేసుక్రీస్తు పుట్టిన రోజు (క్రిస్మస్) వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి.ముఖ్యంగా మండల పరిధిలోని మాధవరం, రాంపురం, టి.నారాయణపురం,ఖగ్గల్లు,రచ్చుమర్రి, మాలపల్లి, పరమాన్‌దొడ్డి సింగరాజనహళ్ళి, వగరూరు, వి.తిమ్మాపుర ం,బూదూరు,సూగూరు,చిలకలదోణ,కల్లుదేవకుంట,మంత్రాలయం,చెట్నహళ్ళి గ్రామాల్లో ఈ వేడుకలు క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకు న్నారు. డివిజనల్ చైర్మెన్ వేదనాయకం,సంఘకాపరులు రాజన్నల ఆధ్వర్యంలో ఉదయం నుండే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.వేకువజాము నుండే ప్రతి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ యేసు క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పాటలతోను,వాక్యము తోను యేసుక్రీస్తును స్తుతించారు. పరలోకపు తండ్రి మానవుల పాపములను పరిహరించడానికి యేసుక్రీస్తును మనకు ఇచ్చినట్లు వర్తమానములో పేర్కొన్నారు.మనము కూడా ఇతరులకు సహాయం చేసినప్పుడే నిజమైన క్రిస్మస్ అవుతుందని వెల్లడించారు.

2వ వార్డులో వేగవంతంగా అభివృద్ధి పనులు

నందికొట్కూరు,డిసెంబర్ 25,ప్రభాతవార్త: వార్డులలో వేగవంతంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు అధికారులతో చర్చించి 2వ వార్డులో 14వ ఆర్థిక సంఘం నిధులతో పనులు చేస్తున్నట్లుగా మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ అన్నారు. 2వ వార్డులో చేపట్టిన డ్రైనేజ్ పనులకు వైస్ చైర్మన్ మొల్లరబ్బానీ, కౌన్సిలర్ జాకీర్‌హుశ్శేన్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతు పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి భారీగా నిధులు విడుదల చేశారని, ప్రజా సంక్షేమ పథకాలకు ఇస్తున్న ప్రాధాన్యతను అభివృద్ధి పనులకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తు అందరి మన్ననలు పొందిన ఘనత సి.యం.కే దక్కుతుందన్నారు. వార్డులో ఇంకా అనేక పనులు చేపట్టాల్సి వుందని దీనిపై ఇటీవలే కమీషనర్‌తో చర్చించామని ఆయన సానుకూలంగా స్పందిస్తు కమేలా, సి.సి.రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రహాంతుల్లా, ముజీబ్, ఆజం, హాబీబ్ వాలెంటీరు తదితరులు పాల్గొన్నారు.

30న మండల సర్వసభ్య సమావేశం

దేవనకొండ,డిసెంబరు 25,ప్రభాతవార్త : ఈ నెల 30వ తేదీన స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గౌరీదేవి ఆదివారం విలేకర్లకు తెలిపారు. మండల సర్వసభ్య సమావేశంలో వ్యవసాయం,ఆర్‌డబ్ల్యుఎస్,గృహ నిర్మాణం,ప్రాథమిక విద్య,ఉపాధి హామీ పథకం,పారిశుద్ధ్యం,ప్రజారోగ్యం, పశుపోషణ,రెవెన్యూ, పంచాయతీరాజ్,విద్యుత్ వంటి అంశాలపై చర్చిస్తున్నట్లు తెలిపారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

జగన్ ప్రభుత్వంలో ముస్లీంలకు అన్యాయం

నందికొట్కూరు,డిసెంబర్ 25,ప్రభాతవార్త: రాష్ట్రంలో వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ముస్లీంలకు అన్నింట అన్యాయం జరిగిందని టి.డి.పి.నాయకులు ఆరోపించారు. ఆదివారం పార్టీ ఆదేశాల మేరకు టి.డి.పి.రాష్ట్ర ముస్లీం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షకీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఇదే కర్మా రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ముస్లీం కాలనీలలో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేస్తు ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ముస్లీంల సంక్షేమానికి తూట్లు పొడిచిన జగన్‌మోమాన్‌రెడ్డిని ఇంటికి సాగనంపడానికి ప్రతి ముస్లీం జగన్ వద్దు-సైకిల్ ముద్దు అనే సంకల్పంతో సన్నద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముస్లీం మైనార్టీ సెల్ అధ్యక్షులు సొదీ చాంద్, నాయకులు అమీద్, రసూల్‌ఖాన్, అబ్దుల్లా,వహీద్, హాసన్‌మియ్య, జిలాని, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీమ ప్రాజెక్టుల నిర్మాణంలో నిర్లక్ష్యం

– సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య

ఆస్పరి,డిసెంబరు 25,ప్రభాతవార్త : రాయలసీమలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడంలో కేం ద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య విమర్శించారు. ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గంలో గూళ్యం దగ్గర వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల సామర్థ్యంతో నిర్మించాలన్నారు. ఆలూరు నియోజకవర్గం నిత్యం కరువు,కాటకాలకు నిలయంగా మారిందని,ప్రతి ఏడాది కూడా ఈ ప్రాంతం నుండి వేల సంఖ్యలో ప్రజలు,రైతులు, యువకులు వలసలకు వెళుతుండటంతో ఈ ప్రాంతం వలసలకు నిలయంగా మారిందన్నారు. నియోజకవర్గంలో దేవనకొండకు హంద్రీనీవా,హొళగుందకు ఎల్ఎల్‌సి, చిప్పగిరికి ఏబిసి కెనాల్, నగరడోన రిజర్వాయర్,హాలహర్వికి హెచ్ఎల్‌సి,ఆలూరుకు వేదావతి సాగు,తాగునీటి పథకాలు వున్నాయన్నారు. ఆస్పరి మండలానికి మాత్రం సాగు,తాగునీరు అందించేందుకు ఎలాంటి పథకాలు లేవన్నారు. వేదావతి ప్రాజెక్టులోకి ఆస్పరి మండలాన్ని చేర్చాలన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం రూ.100కోట్లు కేటాయిస్తే ఈ ప్రాజెక్టును మెగా కంపెనీ వారికి 3టిఎంసిల సామర్థ్యంతో నిర్మించాలని పనులు అప్పగించడం జరిగిందన్నారు. అయితే పనులు చేసిన గుత్తేదారులకు నేటికీ బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిపివేయడం జరిగిందన్నారు. నిధుల కేటాయింపులో వేదావతికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. సీమ ప్రాంతంలో ఎక్కడ కూడా ప్రాజెక్టు నిర్మాణం పనులు ఒక్కడ అడుగు కూడా ముందుకు సాగిన దాఖలాలు లేవని రాబోవు కాలంలో రాయలసీమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీమ ద్రోహిగా నిలవడం ఖాయమన్నారు. వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల సామర్థ్యంతో నిర్మాణం చేపట్టాలని పెద్దఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. అలాగే నేడు సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి,సహాయ కార్యదర్శి రాజశేఖర్,పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి,సీనియర్ నాయకులు అంజినయ్య,ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మన్న,హమాలీ యూనియన్ మండల నాయకులు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జూపాడుబంగ్లా,డిసెంబరు 25, ప్రభాతవార్త : కరుణామూర్తి, ప్రేమమయుడు క్రీస్తు జన్మదినం సందర్భంగా ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తంగడంచ, తూడిచెర్ల, పారుమంచాల, జూపాడుబంగ్లా, తర్తూరు, మండ్లెం, తరిగోపుల, 80.బన్నూరు, పోతులపాడు, తాటిపాడు తదితర గ్రామాల్లో క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శనివారం రాత్రి నుంచి అందంగా తీర్చి దిద్దిన చర్చిల్లో క్రైస్తవ సోదరులు నూతన వస్త్రాలను ధరించి బైబిల్ పఠనం చేశారు. ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.

నూతన టెక్నాలజీ బైక్‌ను ప్రారంభించిన జయమనోజ్‌రెడ్డి

ఆదోని రూరల్,డిసెంబరు 25,ప్రభాతవార్త : పట్టణంలోని నిర్మల్ థియేటర్ ప్రధాన రోడ్డులో గోవిందు బజాజ్ షోరూంలో కొత్త టెక్నాలజీతో మార్కెట్‌లోకి వచ్చిన బజాజ్ పల్సర్ పి150 బైక్‌ను నియోజకవర్గ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు,యువనేత జయమనోజ్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీ అనుగుణంగా రీ ఇంజనీరింగ్ అత్యధిక టెక్నాలజీతో యువతకు నచ్చేవిధంగా ఈ బైక్ మార్కెట్‌లోకి రావడం జరిగిందన్నారు. బజాజ్ షోరూం యాజ మాన్యం నరసింహగౌడ్ మాట్లాడుతూ పల్సర్ పి150 మరియు ఎన్160న్యూ వర్షన్ టెక్నాలజీతో మార్కెట్‌లోకి రావడం జరిగిందన్నారు. యువతను ఆకట్టుకునే విధంగా మోనో సస్పెన్షన్ టెక్నాలజీ,ప్రొజెక్టెడ్ హెడ్ ల్యామ్,సీటింగ్ కంఫర్ట్,మొబైల్ చార్జింగ్ అలాగే పెట్రోల్ ఇండికేషన్ తదితర టెక్నాలజీ ఫీచర్స్‌తో బజాజ్ పల్సర్ రావడం జరిగిందన్నారు. ముఖ్యంగా మనం వేసే పెట్రోల్ ఎన్ని కి.మీలు వస్తుందో ముందుగానే తెలియజేస్తుందని అన్నారు. అలాగే ఎల్ఈడి లైట్ ఈ బైక్‌కు ప్రత్యేకమని ఈ బైక్ ద్వారా ఎన్ని కి.మీలు ప్రయాణించినా బ్యాక్ పెయిన్ ఉండదని ఆయన తెలిపారు. ఈ నూతన టూవీలర్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో వైసిపి నాయకులు నరసింహమూర్తి,నెట్టేకల్ వైసిపి సర్పంచ్ రామాంజనేయులు, వినోద్‌రెడ్డి, లక్ష్మణ్,రాము, చంద్రశేఖర్‌గౌడ్,ఫైనాన్స్ స్టాఫ్ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఆస్పరి,డిసెంబరు 25,ప్రభాతవార్త : శాంతి భూత యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ వేడుకలను ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరిలో యేరుసలేము ప్రార్థన మందిరంలో క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,సర్పంచ్ మూలింటి రాధమ్మలు ముఖ్యఅతిథులుగా హాజరై కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండల పరిధిలోని శంకరబండ గ్రామంలో సిబిటి ఆదోని వారి ఆద్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు సంఘం చర్చిని ఎంపిపి సుంకార ఉమాదేవి భర్త రామాంజనేయులు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్లు జీవరత్నం,జయరాజులు మాట్లాడుతూ చర్చిలకు వచ్చిన భక్తులందరికి క్రీస్తు సందేశాన్ని వినిపించారు. ఉదయాన్నే స్నానమాచరించిన క్రైస్తవులు కొత్త దుస్తులు ధరించి చర్చిలకు వెళ్లి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. దీంతో చర్చిలు కిటకిటలాడాయి. అలాగే మండల పరిధిలోని కారుమంచి,తంగరడోన,బిణిగేరి,ములుగుందం, చిన్నహోతూరు తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. రానున్న రోజుల్లో కరోనా బారి నుండి ప్రపంచాన్ని క్రీస్తు కాపాడుతాడని ప్రపంచంలో ఉన్న ప్రజలందరిని సుఖసంతోషాలతో ప్రభువు ఉంచుతారని దైవసహాయకులు జయరాజు సందేశమిచ్చారు. ప్రార్థన అనంతరం క్రైస్తవులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి దొరబాబు,సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్,వైకాపా మండల కన్వినర్ పెద్దయ్య,కోకన్వినర్ పురుషోత్తమ్‌రెడ్డి,టిడిపి నాయకులు ముత్యాలరెడ్డి,దాబా నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గురుకులం చెంచు బాలురకు పుస్తకాలు పంపిణి

నందికొట్కూరు,డిసెంబర్ 25,ప్రభాతవార్త: భక్తకన్నప్ప గురుకులం చెంచు బాలుర అవాసంలో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతమైన స్తాయికి చేరుకోవాలని సేవా భారతి జిల్లా అధ్యక్షులుమరియు అశ్వినీ హాస్పటల్స్ అధినేత డాక్టర్.సి.శ్రీనువాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తపల్లి మండలం గోకవరం గ్రామంలోని భక్తకన్నప్ప గురుకులం చెంచు బాలుర అవాసం కేంద్రాన్ని ఆయన కుటుంబ సభ్యులతో సంధర్శించారు. ఈ సంధర్భంగా ఆయన విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.బి.ప్రమీల, డాక్టర్.సురేష్‌కుమార్‌రెడ్డి, డాక్టర్. స్పూర్తి, శ్రీమతి గుణంపల్లి నారాయణమ్మవైద్యశాల పర్యవేక్షకులు వాసుదేవరెడ్డి, అవాస బృంధం రామక్రిష్ణ, జి.వెంకటరమణ, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా క్రిస్మస్ వేడుకలు

దేవనకొండ,డిసెంబరు 25,ప్రభాతవార్త : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఆదివారం క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలను ప్రత్యేకంగా అలంకరించి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు సమాజానికి ఇచ్చిన సందేశాన్ని చర్చిలలో పాస్టర్లు తెలియపరిచారు. ముఖ్యంగా మండల కేంద్రమైన దేవనకొండతో పాటు తెర్నేకల్,పి కోటకొండ,కరివేముల,పల్లెదొడ్డి,గద్దెరాళ్ల,పొట్లపాడు,కప్పట్రాళ్ల, జిల్లేడు బుదకల తదితర గ్రామాల్లో క్రైస్తవ సోదరులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఘనంగా వాజపేయి జయంతి

ఎమ్మిగనూరు డిసెంబర్ 25 ప్రభాతవార్తః బిజేపి అసెంబ్లీ ఇంచార్జీ కేఆర్.మురహరి రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కార్యాలయం నందు అటల్ బిహరి వాజపేయి జన్మదిన సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు గర్భిణీ స్త్రీలకు పాలు, బ్రెడ్లు, పండ్లను పంపిణి చేశారు. ఈసంధర్భంగా వాజపేయి అందించిన పథకాలు, చేసిన సేవలు ను గుర్త చేసుకోవడం, ఆయన జన్మదిన పురస్కరించుకొని దేశం అంతటా సూపరిపాలన దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈకార్ య్రమంలో టౌన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, జిల్లా మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి షాహిద్ ఆఫ్రిద్, గోనేగండ్ల మండల అధ్యక్షులు సుధా నాయుడు, ఖాసీం నాయుడు, వినయ్, ఈరన్న, మధు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని జయంతి వేడుకలు

నంద్యాల,డిసెంబర్ 25,ప్రభాతవార్త: పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ఫిరంగి బ్రహ్మయ్య ఆచారి ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని వాజపేయి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ ఉపాధ్యాక్షులు ఇనుగురు రమేష్‌బాబు, గంజి వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ జయభారత్‌రెడ్డి, కార్యదర్శి ఎలిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కోడుమూరు,డిసెంబర్ 24, (ప్రభాతవార్త) ః కోడుమూరు మండలంలోని ఆదివారం క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలో పలుచోట్ల ఉన్న చర్చీల దగ్గర సంఘం సభ్యులు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు జరుపుకున్నారు. స్థానిక ఎబిఎం చర్చిదర్గ జరిగిన చర్చి పాస్టర్ సామెల్ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ ప్రార్థనలకు ఎబిఎం సంఘం సభ్యులు భారీగా తరలివచ్చారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఆయా చర్చీలను సంఘం సభ్యులు సోభయమానంగా తీర్చిదిద్దారు. అందమైన విద్యుత్ ద్వీపాలతో చర్చీలను సర్వాంగ సుందరంగా అలంకిరించారు. అంతేగాక ఆయా గ్రామాలలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఆటల పోటీలను నిర్వహించి ఈ ఆటలల

చంద్రమౌళిరెడ్డి అకాల మరణం భాధాకరం

జూపాడుబంగ్లా, డిసెంబర్ 25. ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాణాధికారి ధర్మారెడ్డి కుమారుడు ఏవి చంద్ర మౌళిరెడ్డి అకాల మరణం చెందడం భాధాకరమని ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, బిసి సంక్షేమ, సినిమాటో గ్రఫీ, ఐ అండ్ పిఆర్ శాఖ మంత్రి చెల్లు బోయిన వేణుగోపాల క్రిష్ణలు అన్నారు. నాలుగవ రోజు అధివారం పలువురు ప్రముఖులు ధర్మారెడ్డి కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈసందర్భంగా మంత్రులు మాట్లాడుతూ చంద్రమౌళిరెడ్డికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అనుకున్నాం. అలాంటిది చిన్న వయస్సులో ఇలా అర్థాంతరంగా అందరికీ దూరమవడం భాదాకరమన్నారు. పుత్రశోకం నుంచి త్వరగా కోలుకునే విధంగా మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ధర్మారెడ్డికి ప్రసాదించాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులందరికి ప్రగాఢ సంతాపాన్ని తేలియజే శారు. ఎస్ఈబి డైరెక్టర్, డిఐజి రమేష్‌రెడ్డి, గ్రేహండ్స్ డిఐజి గోపినాథ్‌జెట్టి, ఏసిబి డిఐజి అశోక్‌కుమార్‌లు ధర్మారెడ్డిని పరామర్శించి,వారి కుటుంబానికి తమ ప్రగాడా సానుభూతి తెలుపుతూ మనోధైర్యం చెప్పారు. అదే విధంగా ఎస్‌పి అంబిరెడ్డి, విద్యాసంస్థల అధినేత తిమ్మయ్యలు ధర్మారెడ్డిని ఓదార్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జూపాడుబంగ్లా జెడ్పీటిసీ ఫోచా జగదీశ్వరరెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, హేమశేఖరెడ్డి, ధర్మారెడ్డి తమ్ముడు నాగేశ్వరరెడ్డి, విశ్వనాథరెడ్డిలు ఉన్నారు.

సరికొత్త టెక్నాలజితో కంటి ఆపరేషన్

ఎమ్మిగనూరు, డిసెంబర్25 ప్రభాతవార్త: ఎమ్మిగనూరు పట్టణంలోని వివర్స్ కాలనీ యందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవెంకటేశ్వర కంటి వైద్యశాల నందు ఆదివారం చిలకలడోణ గ్రామానికి చెందిన హనుమంతమ్మ అనే వృద్ధురాలికి సరికొత్త టెక్నాలజితో కంటి ఆపరేషన్ డాక్టర్ ఎ.నాగవంశి కృష్ణ అధ్వర్యంలో విజయవంతంగా చేశారు. అత్యధునిక పరికారలతో ఎమ్మిగనూరు పట్టణంలో కంటి వైద్యశాల ఏర్పటుచేయడం ఎంతో హర్షనీయమన్నారు. ఆదేవిధంగా కర్నూలుకు వెళ్లి అపరేషన్లు చేసుకోవడం వృద్ధులకు కాస్త ఇబ్బందికరంగా ఉండేది. అయితే ప్రస్తుతం నూతన వైద్యశాలను ఏర్పాటు చేసి అందరికి అందుబాటులో ఉంటూ కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. సరికోత్త టెక్నలజీతో కంటిని పరిక్షిచడం జరుగుతుందని ఇందులో ముఖ్యంగా కంటికి సూది వేయకుండా,ఒక కుట్టులేకుండా ఆపరేషన్ చేసి గంటకే వారిని డిశ్చార్జ్ చేయడం జరగుతుందని వైద్యుడు తెలిపారు.

టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

బేతంచెర్ల,డిసెంబర్25,ప్రభాతవార్త: పట్టణంలోని టీడీపీ నాయకుడు మేకల నాగరాజు గృహంలో ఆదివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు డోన్ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కేక్‌ను కట్‌చేసి క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు.మన్నె సుబ్బారెడ్డి క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి,జిల్లా బీసీసెల్ అధ్యక్షులు ఎర్రమల్ల నాయుడు,పోలూరు రాఘవరెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,బుగ్గన ప్రసన్నలక్ష్మి,నాయకులు ,కార్యకర్తలు,క్రిస్టియన్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

కర్నూలు బ్యూరో,డిసెంబరు 25,ప్రభాతవార్త : కర్నూలు పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలసిన సంకల్ బాగ్ హరిహర క్షేత్రంలో వెలసివున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి 17వ వార్షిక బ్రహ్మోత్సవముల ఆహ్వాన పత్రికలను ఆదివారం బ్రాహ్మణ హితైషి పెద్దలు,రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూలు బ్రాహ్మణ సంఘం ఆద్వర్యంలో హరిహర క్షేత్రంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నియమ,నీష్టలతో నిర్వహిస్తున్నారని ,శ్రీవారి బ్రహ్మోత్సవ సమయములో ధ్వజారోహణ మరియు చక్రస్నానం సమయంలో గరుడ పక్షులు ఆలయం శిఖరం మీద ప్రదక్షిణ చేయడం దైవలీలలు అని,పవిత్ర తుంగభద్ర నది తీరంలో కల ఈ హరిహర క్షేత్రం మహిమాన్వితం అయినదని తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు 2023జనవరి 22వ తేదీ నుండి ధ్వజారోహణతో

మొదలై ఫిబ్రవరి 1వ తేదీన చక్రస్నానంత ముగుస్తాయని, హిందూ బంధువులందరు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర బ్రహ్మోణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖర్‌శర్మ,కార్యదర్శి హెచ్‌కె రాజశేఖర్‌రావులు మాట్లాడుతూ హరిహర క్షేత్రం అభివృద్ధికి మహారాజ పోషకులుగా ముందుండి పనులు చేయిస్తున్న టీజీ వెంకటేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి హెచ్‌కె మనోహరరావు,కార్యవర్గ సభ్యులు కెజీ ప్రభాకర్, శివరాంప్రసాద్, ఉమేష్, రాఘవేంద్ర, ప్రసన్న సాయికుమార్,మహిళా సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సుయమీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు

మంత్రాలయం,డిసెంబర్ 25,ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో పూర్వపు పీఠాధిపతులైన శ్రీ సుయమీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా శ్రీ సుయమీంద్రతీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విశేష ఫల పంచామృతాభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలుఅందజేశారు.అనంతరం మూలరాముల పూజ చేశారు.అలంకార సంతర్పణ తదితర ప్రత్యేక పూజలు చేసి తరలివచ్చిన భక్తులకు స్వామివారి అనుగ్రహ సందేశం తెలియజేశారు.ఈ వేడుకల్లో ఏపినుండే కాక కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడు,తెలంగాణ,కేరళ తదితర రాష్ట్రాల అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.

క్రీడలు మానసిక వికాసాన్ని ఇస్తాయి

గోనెగండ్ల డిశంబరు 25 ప్రభాతవార్త : క్రీడలు మానసిక వికాసాన్ని,శారీరక వికాసాన్ని ఇస్తాయని మాజీ ఎమ్మెల్యే ,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆదివారం గాజులదిన్నె గ్రామం నందు దివంగత నేత మాజీ మంత్రి బీవీ మోహన్‌రెడ్డి స్మారకార్థం కబడ్డీ పోటీలను వారు ప్రారంభించారు.అంతకు ముందు మాజీ మంత్రి బీవీ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి ఆర్పించారు.ఈ కబడ్డి పోటీలకు మండలంలోని పలు గ్రామాల నుంచి క్రీడాకారులు వచ్చారు.బీవీ జయనాగేశ్వం రెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వార క్రీడాకారుల మద్య మంచి స్నేహాసంబందాలు ఏర్పడతాయని ఇతర ప్రాంతాల ఆచార వ్యవహరాలు తెలుస్తాయిని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ నజీర్‌సాహెబ్,మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య నాయుడు ,గాజులదిన్నె ప్రభాకర్‌నాయుడు, చంద్ర,ఆచారి, బేతాళ బడేసాహెబ్, రమేష్‌నాయుడు, నూరఅహ్మద్, ఫకృద్దీన్,కులుమాల ఉల్లిగడ్ల రాముడు, మిన్నల్లా, పెద్దనేలటూరు శేషప్ప నాయుడు ,తిమ్మారెడ్డి, పెద్దయ్య, మాజీ సర్పంచ్ యాకోబ్ పాల్గొన్నారు.

గంజహళ్ళిలో.. క్రిస్మస్ రోజు విషాదం

- రోడ్డు ప్రమాదంలో దళిత హుస్సేన్ మృతి
- మరో నలుగురికి తీవ్ర గాయాలు
- ఆసుపత్రిలోని బందువును పలకరించేందుకు వెలుతూ ఆటో ప్రమాదం

గోనెగండ్ల డిశంబరు 25 ప్రభాతవార్త మండల పరిధిలోని గంజహళ్ళి గ్రామం శివార్లలో ఆదివారం క్రిస్మస్ రోజు క్రిష్టియన్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది.గంజహళ్లి గ్రామ శివార్ల దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో దళిత కొత్తింటి హుస్సేన్ (55) అనే వ్యక్తి మృతి చెందగా మరో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్ఐ తిమ్మారెడ్డి అందించిన సమాచారం మేరకు వివరాలు గంజహళ్ళి గ్రామానికి చెందిన హుస్సేన్ క్రిస్మస్ పండగ సందర్భంగా ఆదివారం ఉదయం పండుగను ఇంట్లో ఘనంగా జరపుకొన్నారు.అయితే గత కొన్ని రోజుల క్రితం హుస్సేన్ బందువు నాగన్నను కర్నూలు ఆసుపత్రిలో ఆనారోగ్యకారణంగా చేర్పించారు.పండుగ రోజు కావున పిండి వంటలను చేయించి క్యారియర్ కట్టుకొని తన ఇంట్లోని 12 మంది కుటుంబసభ్యులతో కలసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగన్నను పరామర్శించేందుకు ఆటోలో కర్నూలుకు బయలు దేరారు.గ్రామ శివార్లు దాటగానే ఎరుదుగా వాహనం రావడంతో తప్పించబోయి ఆటో ఆదుపు తప్పి బోల్తా పడింది.అందులో ప్రయాణిస్తున్న 12 మంది కిందపడ్డారు.అయితే హుస్సేన్ తలకు తీవ్రగాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.లక్ష్మి,నాగన్న, బజరితో పాటు మరోకరికి తీవ్రగాయాలయ్యాయి.వారిని చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.క్రిస్మస్ పండుగరోజు సంతోషంతో క్యారియర్ కట్టుకొని బందువును చూసేందుకు వెలుతున్న సమయంలో ప్రమాదం జరగడం వ్యక్తి మృతి చెందడంతో గంజహళ్లి క్రిష్టియన్స్ ఇండ్లలో విషాదం చోటు చేసుకుంది.మృతుడికి నలుగురు కూతుర్లు ఉన్నారు.మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కేక్‌కట్ చేసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె,డిసెంబర్25,ప్రభాతవార్త: బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు ఆదివారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని కేక్‌కటౌచేసి నియోజకవర్గంలోని క్రైస్తవ సోదర,సోదరిమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ జీసస్ గడిపిన జీవితం ప్రపంచ మానవళికి ఆదర్శం కావాలని క్రిస్మస్ పండుగ రోజున క్రైస్తవ సోదరులు ప్రత్యేక కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.బనగానపల్లె నియోజకవర్గ క్రైస్తవ సోరులందరూ ఎంతో సంతోషంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కంపమల్ల గ్రామ వైసీపీ నాయకుడు శ్రీరాముల అబ్రహాం,శ్రీరాముల ప్రతాప్,బాలమద్దయ్య,యశ్వంత్,క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లాడ్జ్‌లలో అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు

– పార్కింగ్‌కు పలు ప్రదేశాలు పరిశీలన

మంత్రాలయం,డిసెంబర్ 25,ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ఉన్న లాడ్జ్‌లలో ప్రయాణికులు,భక్తుల నుండి లాడ్జ్ యజమానులు అధిక ధరలు వసూలు చేస్తే లాడ్జ్ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వేణుగోపాల్‌రాజు అన్నారు.ఆదివారం మంత్రాలయంలోని లాడ్జ్ యజమానులతో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్యతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు మంత్రాలయం వస్తూ ఉంటారన్నారు.భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరళమైన ధరలకే రూంలను అద్దెకు ఇవ్వాలని సూచించారు.లాడ్జ్‌లలో ధరల పట్టికలను తప్పకుండా ఉంచాలని తెలిపారు.మంత్రాలయంలోని పలు ప్రాంతాలను వాహనాల పార్కింగ్‌కు పరిశీలించారు.సుజయీంద్ర నగర్ కాలనీ వెనుక భాగంలో వాహనాలను పార్కింగ్ చేయడానికి రాఘవేంద్ర సర్కిల్ నుండి నాగలదిన్నె రహదారి మీదుగా సుజయీంద్ర నగర్‌కు వాహనాలు చేరుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ప్రధాన రహదారి,వేద పాఠశాల,ఎంటిఆర్ లైన్‌లో ముందు బాగంలో ఏర్పాటు చేసుకున్న తోపుడు బండ్లను తొలగించాలని కోరారు.ఆటో డ్రైవర్లు కూడా ఆటోలను వారికి కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేయాలన్నారు.

జాతీయ యోగ రెఫ్రిలుగా జిల్లా వాసులు..

కర్నూలు క్రైమ్,డిసెంబర్,25,ప్రభాతవార్త ః యోగ ఫేడరేషన్ ఆఫ్ ఇండియాన్ ఆధ్వర్యంలో హర్యానా వేదికగా నేడు ఆన్లైన్ ద్వారా నిర్వహించిన జాతీయ స్థాయి న్యాయ నిర్ణీతల పరీక్షలోఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కర్నూలు జిల్లా నుండి ప్రముఖ యోగా గురువు ఎస్ ముతాజ్ బేగం కె మునిస్వామి లు హాజరై పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి అడ్వకేట్ శ్రీధర్ రెడ్డి క్రీడా సంఘాల ప్రతినిధులు కర్నూలు జిల్లా యోగా సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశాయి.

వైభవంగా రామలింగేశ్వర స్వామి ఆరాధన మహోత్సవం

ఆలూరు,డిసెంబరు 25,ప్రభాతవార్త : ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలం నిట్రవట్టి గ్రామంలో వెలసిన శ్రీ శరణ రామలింగేశ్వర స్వామి(తాత) 84వ పుణ్య ఆరాధన మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. తెల్లవారుజామున స్వామి వారికి రుద్రాభిషేకం,గంగిపూజ,పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ,మహామంగళారతి వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం దేవాలయం నందు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రామలింగేశ్వర స్వామి వారి పుణ్య ఆరాధన పురస్కరించుకుని కర్ణాటక,ఆంధ్ర భక్తులు తరలివచ్చి స్వామి వారికి మొక్కుబడులు సమర్పించారు. ఈ పూజల్లో భక్తులు పాల్గొన్నారు.

సార్లు.. సమయానికి రారు..!

(తరువాయి)

– చుట్టపు చూపులా వచ్చి వెళ్లుతున్న ఆ ఇద్దరు అధికారులు..!

దాదాపు ఏళ్ల క్రితం నాటి బ్రిటిష్ పాలకులు భూముల సర్వే చేసి వ్యవసాయ, గ్రామ కంఠం, ప్రభుత్వ భూములుగా విభజించి వాటిని రికార్డుల్లో ఎక్కించారు. అప్పటి నుంచి భూముల రీ సర్వే చేయలేదు. ఏళ్ల తరబడి ఉన్న రికార్డులు పాడువడం, భూముల మాయం, కచ్చితమైన విస్తీర్ణం లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. దీనిపై దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి భూముల రీ సర్వే కోసం ప్రత్యేకమైన పథకం ప్రవేశ పెట్టి ఉచితంగా రీ సర్వే చేయిస్తున్నారు. భూముల సర్వే చేయించి కొలతల ప్రకారం భూమి చుట్టూ సర్వే రాళ్లు వేయిస్తున్నారు. రీ సర్వే పూర్తయిన వెంటనే భూ హక్కు, రక్షణ పత్రాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకొవాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో రెవిన్యూ శాఖలో ఓ విఆర్వో ఈ అవకాశాన్ని అసరాగా చేసుకొని రీ సర్వే పేరుతో రెవిన్యూ కార్యాలయానికి వెళ్లకుండా నేరుగా రీ సర్వే పేరుతో వెళ్లిపోతున్నట్లు సమాచారం. దీంతో ఆ విఆర్వో సంతకం కోసం దరఖాస్తు దారులు ఉదయం నుంచి సాయం త్రం వరకు పడిగాపులు కాస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదయం వెళ్లిన విఆర్వో సాయంత్రం చుట్టపు చూపులా రెవిన్యూ కార్యాలయానికి వచ్చి వెళ్లిపోతున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఆ విఆర్ వ్ అయిన వారికే అన్ని సేవలు చేస్తూ..సామాన్యులకు మాత్రం చెప్పులు ఆరిగేలా తిప్పుకుంటున్నట్లు దరఖాస్తు దారులు ఆరోపిస్తున్నారు.

– జాప్యం చేస్తున్న అధికారులు..!

సమయానికి రారు..వచ్చినా ఏదో ఒక సాకు చెప్పి దరఖాస్తు విచారణ అంటే వచ్చి వెళుతుంటారు. చేయి తడపందే ఏ ఫైల్ కూడ ముందుకు వెళ్ళదని..అదేమని ప్రశ్నిస్తే కొర్రీలు తప్పవని..ఇదీ ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో ఆ ఇద్దరు అధికారులు పనితీరుపై విమర్శలు

వెల్లువెత్తుతున్నాయి. రెవిన్యూ శాఖలో అధికారుల సమయపాలన, పనితీరు, పౌర సేవలు తదితరాలపై పరిశీలించి రెవిన్యూ శాఖలో పలు లోపాలు వెలుగు చూశాయి. కార్యాలయంలో ఆ ఇద్దరు అధికారులు వారు వచ్చిందే సమయ ం, చేసిందే డ్యూటీగా తయారైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మీసేవా కేంద్రాలు, ఇతర ఆన్‌లైన్ సర్వీసుల ద్వారా దృవప్రతాల కోసం దరఖాస్తులు చేసుకున్నా రోజుల తరబడి ఆ ఇద్దరు అధికారుల సంతకాల కోసం చెప్పులు ఆరిగేలా తిరుగుతున్నట్లు వాపోతున్నారు. ప్రతి దృవీకరణ పత్రానికి ఖరీదు కడుతుండటంతో పౌర సేవలు ప్రజలకు సక్రమంగా అందటంలేదని దరఖాస్తు దారులు తెలుపుతున్నారు. రైతులకు పాస్తుపుస్తకాల నుంచి విద్యార్థులకు, ఇతరులకు వివిధ దృవీకరణ పత్రాలు కావాలన్నా చేయి తడపందే ఏ పని జరగడం లేదంటున్నారు ప్రజలు. లేదంటే కొర్రీలు వేసి కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిప్పుకుంటారనే ఆరోపణలున్నాయి. దీంతో ఆయా పత్రాలు అవసరమైన వారు అడిగినంత ముట్టచెప్పి పని చేయించుకుంటున్నట్లు సమాచారం. వ్యవసాయ భూముల కొలతలకు సర్వేయర్లు, విఆర్వోలు రైతులకు చుక్కలు చూపిస్తున్నట్లు సమాచారం. కొంతమంది కింది స్థాయి అధికారులు కాసులు తీసుకొని కూడ పని చేయడంలేదనే ఆరోపణలు బలంగా ఉన్నాయి.

– ఎప్పుడు వస్తారో..ఎప్పుడు వెళ్లతారో..?

ఎమ్మిగనూరు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన రెవిన్యూ శాఖలో జవాదుదారీతనం లోపించిందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఉదయం 10:30 గంటలకు కార్యాలయానికి రావల్సి ఉండగా 11గంటలైన తమ కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తుండంతో దరఖాస్తు దారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సమయ పాలన లేకుండా అధికారులు తమ విధులను నిర్వహిస్తున్నట్లు ఖాళీగా ఉన్న కుర్చీలే ఇందుకు నిదర్శనం. వివిధ సమస్యలపై దరఖాస్తు చేసుకున్న ఆర్జిలపై సంతకం కోసం వచ్చిన వృద్ధులు, రైతులు, మహిళలు కార్యాలయం ముందే పడిగాపులు కాస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది కి కూడ సరైన సమాచారం లేకపోవడంతో ఉదయం నుంచి అధికారుల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసిన ప్రజలు చేసేది లేక వెనక్కి వెళ్లి తిరిగి మరుసటి రోజు కార్యాలయానికి వస్తున్నట్లు దరఖాస్తు దారులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందిచి ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో సమయ పాలన పాటించని ఆ ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకోని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన అధికారులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై తహశీల్దార్ ను కింది స్థాయి అధికారులు సమయ పాలన పాటించడం లేదని వివరణ కోరగా నేను రీ సర్వే లో ఉన్నానని, దరఖాస్తు దారులు సంతకాలు చేసేందుకు ఆర్ఐ అందుబాటులో ఉన్నాడని వివరణ ఇవ్వడం జరిగింది.